తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో పంచాయితీ అభివృద్ధి

## వార్డు సభ్యులకు సర్పంచి సన్మానం

**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 02:**





మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో ఇనుగుంట గ్రామ పంచాయతీ అభివృద్ధి జరిగిందని సర్పంచ్ కొణిదల విజయమ్మ అన్నారు. మండల పరిధిలోని ఇనుగుంట గ్రామ సచివాలయంలో వార్డు సభ్యులను సర్పంచ్ విజయమ్మ ఘనంగా పూలమాలను శాలువాలతో సన్మానించారు. పంచాయితీ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా ఇనుగుంట గ్రామపంచాయతీ ప్రజలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయమ్మను ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయమ్మ మాట్లాడుతూ తనను పంచాయతీ సర్పంచిగా గెలిపించి ఐదేళ్ల కాలంలో పూర్తిగా సహాయ సహకారాలు అందించి నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇనుగుంట పంచాయతీ అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పూర్తి సహకారం అందించాలని పంచాయతీకి సంబంధించి నిధులు మంజూరు చేసే విషయంలో నిస్వార్థంతో, నిజాయితీతో పని చేశారని తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధిలో త్రాగు నీటికి, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పైప్ లైన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కి నిధ్ర మంజూరు చేసి తన వంతు సహాయ సహకారాలు పంచాయతీకి అందించాలని గుర్తు చేశారు. తనను పంచాయతీ సర్పంచిగా ఎంపిటిసి గెలిపించి తనపై నమ్మకం ఉంచినందుకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు. తాము మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట ఎప్పుడు కలిసి పని చేస్తాను సూచించారు. ఇనుగుంట గ్రామంలో ప్రజలు తమ కుటుంబానికి ఎంపీటీసీ సభ్యులుగాను, సర్పంచ్ గారు ఎంపిక చేసుకున్నందుకు మరో మారు కృతజ్ఞతలు తెలియజేశారు

# వేము ఇంజినీరింగ్ కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.. సిఐ గోపి.

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 2**






పి. కోతకోట సమీపంలోని వేము ఇంజినీరింగ్ కాలేజీలో బి.టెక్ విద్యార్థుల కోసం రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పూతలపట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. గోపి గారు ముఖ్య అతిథిగా హాజరై, ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విశదీకరించారు.ఈ సందర్భంగా శ్రీ డి. గోపి గారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరియు రాష్ట్ర స్థాయిలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నదని, ముఖ్యంగా యువతలో నిర్లక్ష్య ధోరణి ప్రధాన కారణంగా మారుతున్నదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాల పట్ల కట్టుబాటు ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ డా. నవీన్ కిలారి గారు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలతోనే కాకుండా సామాజిక బాధ్యతతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా తమ భద్రతతో పాటు సమాజ భద్రతను కాపాడే బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాలేజీ తరపున భవిష్యత్తులో కూడా ఇటువంటి సామాజిక అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి పేరిట అడ్డగోలు దోపిడీ







## చట్టభద్రత అంటూ కొత్త డ్రామాలు..

## చంద్రబాబు తీరుపై

## మండిపడిన కాకాణి

**ముత్తుకూరు.. స్వర్ణ సాగరం**

అమరావతి పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. దోపిడి బయటపడుతుందనే భయంతోనే అమరావతికి చట్టభద్రత అంటూ కొత్త డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. మండలంలోని పంటపాలెం గ్రామంలో గురువారం పర్యటించిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మావిగన్ పేరిట మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలుపుతూ రాజధాని కారిడార్ నిర్మించాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదనకు తెలుగు ప్రజలు స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేల నుంచి రూ.14 వేల వరకు ఖర్చు చూపించి తమ అనుచరులకు కట్టబెట్టి భారీగా డబ్బులు దండుకుంటున్నారని విమర్శించారు. ప్రజల అవసరాల కంటే స్వార్థ ప్రయోజనాలకే చంద్రబాబు పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. అమరావతి నిర్మాణం పేరిట లక్షల ఎకరాల భూములు రైతుల నుంచి సేకరించి ఎటువంటి అభివృద్ధి చేపట్టకపోవడంతో అక్కడి రైతులు ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. అమరావతిని దేవతల రాజధాని, ప్రజల రాజధాని అంటూ సినిమా టైటిల్స్ చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే లక్ష ఎకరాలకు పైగా అభివృద్ధి చేసి, సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంపై మూడు లక్షల కోట్లకు పైగా అప్పులు మోపిన చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై భారం పెంచిందని ఆరోపించారు. రాజధాని చుట్టూ వేల ఎకరాలు బినామీల పేరిట కొనుగోలు చేసి, ఇన్సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. అమరావతిని బంగారు బాతుగా మార్చుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు మరో 15 సంవత్సరాలు అధికారంలో ఉంటామని డాంబికాలు పలుకుతున్నారని, 2028లోపు రాజధానిని పూర్తి చేస్తానని చెబుతున్నాడని చెప్పారు. నిజంగా ఆ పరిస్థితి ఉంటే అమరావతికి చట్టభద్రత ఎందుకు అవసరమని ప్రశ్నించారు. 2029 నాటికి అమరావతి పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడం లేదని, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాదనే భావనతోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తన సొంత ఆస్తులను కాపాడుకునేందుకే అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించేలా చట్టం తెచ్చుకున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అమరావతిని వ్యతిరేకించలేదని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా అమరావతికి ప్రాధాన్యం ఇస్తూ శాసన వ్యవస్థను అక్కడ నుంచే నడిపిస్తామని జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు. చంద్రబాబు సమగ్ర అభివృద్ధి అంటూనే ఒకే ప్రాంతంపై దృష్టి కేంద్రీకరించి ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నాడని విమర్శించారు. ప్రజల ఆశలు, అవసరాలకు అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, జగన్ నాయకత్వంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత పేరిట టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను పట్టించుకోమని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా మహేంద్రబాబు, లక్ష్మీ దంపతుల వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనారోగ్యంతో ఉన్న రావి రవీంద్రబాబు రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, ఎంపీటీసీ రావి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్, నాయకులు చెంగారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, బ్రహ్మానందం , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధతపై సంబరాలు

**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 2.**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం రాత్రి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీలరాణి , ఏవో అన్నపూర్ణ రావు , తెలుగుదేశం పార్టీ నాయకులు సంచి కృష్ణయ్య, కందమూడి శివకుమార్, దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, మునీష్ , సిద్దులయ్య, సత్యంరాజు, నరేంద్ర కొవ్వొత్తులు వెలిగించి ఆనంద సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతిని ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ లోక్ సభ, రాజ్య సభల్లో బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ..నగదు మాయం

**స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 02**



డోర్నకల్ మండలం వెన్నరం గ్రామ పరిధిలోని రాంకుంట తండాలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తండాకు చెందిన తేజావత్ హరియా బుధవారం తన కుమారుడు ఎంగేజ్మెంట్ కు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 2,లక్షల 20 వేలు రూపాయలు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డోర్నకల్ సీఐ చంద్రమౌళి కెసు నమోదు చేసి క్లూస్ టీమ్ తో వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై వంశీధర్, కానిస్టేబుల్ రవి,పాషా,వీరన్న, తదితరులు ఉన్నారు

## నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు విజ్ఞప్తి చేసిన యానాది హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి

**నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 2**



ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అనేక క్యాడర్లలో ఉద్యోగం ప్రకటనలు వస్తున్నాయి. SSC, ఇంటర్మీడియట్, ITI, పాలిటెక్నిక్, BCA, MCA, Btech, డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగం అవకాశాలు రాకపోవడం వలన నిరుత్సాహపడి దినసరి కూలీలుగా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న విషయం మీకు తెలుసు. ఈ సమస్య పరిష్కారానికి యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజింగ్ తీబర్వవ మరియు సభ్యులు ఆలోచన చేసి నెల్లూరు జిల్లాలోని గిరిజన యువతీ యువకులకు వారి వారి అర్హతలను బట్టి ఉచిత శిక్షణ కోచింగ్ ఇప్పించి వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్ణయించినారు. అంతే కాకుండా బ్యాంకింగ్ సెక్టార్లో సెలెక్టెడ్ యువతీ యువకులకు నంద్యాలలో ఉచిత కోచింగ్ ఏర్పాటుచేయాలని నిర్ణయం చేసినారు.ఉచిత కోచింగ్ పొందుటకు మీరు మీ మీ క్వాలిఫికేషన్ వివంˇములతో రేజిస్ట్రేషన్ 15-04-2026 తేదీలోపల చేసుకోవాలి. మీరు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు 8919395578 9440208028 9949517021పొట్లూరి శ్రీనివాసులు, కార్యదర్శి యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నెల్లూరు

## గ్రామపంచాయతీల“ ప్రత్యేక పరిపాలకులు” . “వీరే”

**“తోటపల్లి గూడూరు” మండలం**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాలతో గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు వెల్లడించారు చింతోపు, పేడూరు పంచాయితీలకు తహసిల్దార్ వి సుధీర్ కోడూరు మేజర్ పంచాయితీకి కె వెంకటేశ్వరరావు ఎంపీడీవో ముంగల దొరువువరకవిపూడి పంచాయతీలకు ఎంఈఓ 1ఎస్ వేణుగోపాల రెడ్డిఇసుక పాలెంఎంఈఓ 2ఎం జయరామ నాయుడుమాచర్ల వారి పాలెం తోటపల్లి గ్రామాలకు జి శివయ్య డిప్యూటీ తహసిల్దార్‌తోటపల్లి గూడూరు 1వెంకన్నపాలెం డిప్యూటీ ఎండిఓ కేలక్ష్మీ నరసయ్యవిలుకానిపల్లి నరుకూరు గ్రామాలకు ఓ రమేష్ ఏఈఈ పి ఆర్‌మండపం సౌత్‌ఆములూరు గ్రామాలకు సీనియర్ నాయకులు సిహెచ్ లక్ష్మణ కుమార్‌పొట్లపూడి కొత్తపాలెం గ్రామాలకు డిప్యూటీ ఎండిఓ జిఎస్డబ్ల్యూఎస్ జి నిరంజన్ కుమార్‌పాపిరెడ్డి పాలెం పంచాయితీకిబి రమణమూర్తి ఏఈఈ డ్రెన్సుకోవెరపాలెం పంచాయితీకి షేక్ మహమ్మద్ అలీ ఏ ఈ ఈ ఇరిగేషన్‌వరిగొండ పంచాయతీకి వి శిరీష రాణి ఎంఏఓమల్లికార్జునపురం ఈదూరుపంచాయతీలకుడి పూజితఎఫ్ డిఓ లను నియమించారు

## అమందూరు సర్పంచ్‌కు సన్మానం....

**ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 2**



ఏర్పేడు టీడీపీ కార్యాలయంలో అమందూరు పంచాయతీ సర్పంచ్ బొడుగు గుణాయాదవ్ మరియు వార్డ్ సభ్యులకు ఘన సన్మానం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పాల్గొని శాలు వాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏర్పేడు మ ండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నా యుడు, సీనియర్ నాయకులు పేరం ధనం జయులు నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రం థాలయ ఛైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ మహేష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, మోహన్ నా యుడు, గాలి కృష్ణవేణి, బాబు నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, రవి నాయుడు, కృష్ణప్ప మొదలయ్యార్, కేకే రమణ, రాఘవేంద్ర, రాచటి సుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యం రెడ్డి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి శాశ్వత రాజధానిగా ఆమోదం పట్ల జనసేన పార్టీ హర్షం

**వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 2**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఆమోదించడం పట్ల సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు పేర్కొన్నారు. అమరావతి రాజధాని కి భూములు ఇచ్చిన రైతులు అనేక పోరాటాలు చేసి శాశ్వత రాజధానిగా కోరుకున్నారని ఆ కోరిక నెరవేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీహరి పోట్లూరు సుబ్రహ్మణ్యం వసంత సీనయ్య మల్లిక చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహణ...

**ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 2**




ఏర్పేడు మండలంలో మరియు జడ్‌పీహెచ్‌ఎస్ (ZPHS) ఏర్పేడు పాఠశాలలో స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు పీడీఓలు పాల్గొన్నారు.పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత ప్రాముఖ్యతను తెలియజేశారు.

# కనిగిరి పట్టణంలో భవన నిర్మాణ కార్మికులకు స్వచ్ఛతపై అవగాహన

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 02

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో భాగంగా కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్ నందు మునిసిపల్ కమిషనర్ పి శ్రీధర్ గారి ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికులకు,మరియు పట్టణ ప్రజలకు కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు పాల్గొని కార్మికులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై వివరించారు.అదేవిధంగా భవన నిర్మాణంలో పనికిరాని మెటీరియల్‌ను రోడ్లపై పడవేయకుండా డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సూచించారు.ప్రజా మార్గాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అనంతరం ప్లాస్టిక్ నిషేధం అమలులో భాగంగా హెల్త్ అసిస్టెంట్ చిన్నకేశవులు స్వర్ణ



వార్డు శానిటరీ సెక్రటరీ లు పట్టణంలోని పలు దుకాణాలను సందర్శించి వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ విని యోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, ప్రత్యా మ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించా రు.కార్యక్రమం చివరలో అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రతను



కాపాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలను అధికారులు కోరారు.అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ పై విద్యార్థులకు అవగాహన కలిగించా రు.కార్యక్రమం లో పి సి పల్లి మండల హెల్త్ అసిస్టెంట్ చెన్నకే శవులు,విద్యాధికారి సంజీవ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని - టిడిపి సంబరాలు

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 2



ఏర్పేడు మండలంలోని ఏర్పేడు కూడలిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేయడంతో పాటు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, మహేష్ రెడ్డి కేక్ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సంబరాల్లో భాగమయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతి

స్వర్ణ సాగరం కె వి బి పురం:



భారత ప్రధాని మోడీ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చేందుకు దేశం మొత్తం అమరావతి వైపు నిలబడింది. ఒక్కడు తప్పు.. ఆ ఒక్కరు మావిగన్ మావయ్య. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం.. యావత్ భారతదేశం గురువారం మన "ప్రజా రాజధాని" అమరావతికి బాసటగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతుతో మన అమరావతి ఇప్పుడు జాతీయ స్థాయిలో సగర్వంగా తలెత్తుకుంది. ఇది నవ్యాంధ్ర సాధించిన చారిత్రాత్మక విజయం!ఐదు కోట్ల ప్రజల కలల రాజధానిని గౌరవించి, మనకు వెన్నంటి నిలిచిన కూటమి ప్రభుత్వానికి,ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కొవ్వొత్తులు వెలుగిస్తూ, స్వీట్లు, టపాసులు పేలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ మండల అధ్యక్షులు బాబు, విజయ్ కుమార్, రాజారెడ్డి,మాధవరెడ్డి,జయ చంద్ర, కేవీబీపురం బాలు తిరుపాల్, సందీప్ ,చెంగయ్య,విజయ్ పాల్గొన్నారు

## నూతన రాజధాని ఏర్పాటు చేయుట సంతోషకరం

### కమిషనర్ శ్రీధర్

కనిగిరి స్వర్ణ ఏప్రిల్ 02



అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు కి ఆమోదం పొందడంతో కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ పురపాలక సంఘం నుండి కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధులలో జై అమరావతి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మునిసిపల్ కార్యాలయంలో ముగ్గులు వేసి, కార్యాలయం అంతా విద్యుత్ దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ ర్యాలీలో మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్ సిబ్బంది పూర్ణిమ, చెన్నకేశవ, వెంకటేష్, మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా నిలిచిన పవిత్ర దినం - దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 02



గుడ్ ఫ్రైడే, యేసుక్రీస్తు మానవాళి కోసం చేసిన గొప్ప త్యాగానికి, నిస్వార్థ ప్రేమకు ప్రతీకగా నిలిచే అత్యంత పవిత్రమైన దినమని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కల్వరి సిలువపై యేసు పలికిన ఏడు మాటలు, ఆయాన పొందిన బాధ, చివరకు మరణం ద్వారా పాప పరిహారం మరియు దేవుని ప్రేమను లోకానికి చాటి చెప్పారన్నారు.సమాజంలో ప్రేమ, సహనం, పరస్పర గౌరవం పెంపొందాలని ఆయన ఆకాంక్షించా రు.అలాగే కనిగిరి నియోజకవర్గం లోని క్రైస్తవ సోదర,సోదరీమణులకు గుడ్ ఫ్రైడే పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబం ఆనందంతో, ఆరోగ్యంతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. యేసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగాన్ని, చూపిన నిరుపమానమైన ప్రేమను, క్షమాగుణాన్ని స్మరించుకుంటూ, ఈ పవిత్ర దినాన్ని ప్రార్థనలతో, నిశ్శబ్ద ధ్యానంతో జరుపుకోవాలని గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 02



పామూరు పట్టణంలోని వివేక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ రెండవ సంవత్సరం నాలుగో సెమిస్టర్ పరీక్షలు గురువారం నాడు ప్రశాంతంగా ముగిశాయి గురువారం నాడు జరిగిన స్టాటిస్టిక్స్, జాగ్రఫీ, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ పరీక్షలకు మొత్తం 171 మందికి గాను 138 మంది హాజరయ్యారు మిగతా 33 మంది గైర్హాజరు అయినట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి,కళాశాల సి.ఎస్ మూర్తి మహా లక్ష్మయ్య తెలిపారు.పరిశీలకుడు కాశిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన సహాయసహకారాలతో యూనివర్సిటీ గైడ్ లైన్స్ ప్రకారం పరీక్షలు పూర్తి చేశాము అని తెలిపారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులను సన్మానించిన ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 2



డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ అభివృద్ధి అధికారులకు సన్మానం. ఐరాల మండలంలోని 28 గ్రామ పంచాయితీ లలో 100% పన్నులు వసూలు చేయడంలో సహకరించిన డిప్యూటీ ఎంపీడీవో, ని కమిషనర్ పంచాయతీరాజ్ డెవలప్మెంట్ వారి సూచనల మేరకు మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శులను దుశ్శాలవతో పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరింది

### శాశ్వత రాజధానిగా అమరావతి

### నరుకూరు వేడుకల్లో ...కౌణతం రఘు బాబు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 2



ఆంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లు మండల టిడిపి అధ్యక్షులు కౌణతం రఘుబాబు పేర్కొన్నారు. గురువారం నరుకూరు సెంటర్లో కొవ్వొత్తుల వెలుగుల్లో బాణాసంచా తో సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి శాశ్వత రాజధానిగా చేయడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నేతలు గట్టిగా కృషి చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య మత్స్యకార నేత ఆవుల మునిరత్నం టిడిపి గ్రామ నేత ఏ వెంకటేశ్వర్లు మండల టిడిపి స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రాగిమానుపెంట తారు రోడ్డు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసిన బాలకృష్ణ నాయుడు

బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 2



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండలంలోని రాగిమాను పెంట గ్రామ పరిసర గ్రామాలకు వెళ్లే రహదారి తారు రోడ్డు మంజూరు చేయాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కలిసిన రాగిమానుపెంట తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి బాలకృష్ణ నాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్.పి జయప్రకాష్ నాయుడు,అధ్యక్షులు ధరణి ప్రసాద్ సహకారాలతో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చొరవతో రాగిమానుపెంట సిమెంటు రోడ్డు పనులను పూర్తి చేసుకున్నామని తదుపరి తారు రోడ్డు విషయమై స్థానిక తెలుగుదేశం నాయకులతో కలసి గురువారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలవడం జరిగిందని కలెక్టర్ రాగిమానుపెంట తారు రోడ్డు సమస్యను అతి తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రాగిమానుపెంట యూనిట్ ఇంచార్జ్ బాలకృష్ణ నాయుడు బంగారుపాళ్యం ఎక్స్ సింగల్ విండో చైర్మన్ నాగరాజు నాయుడు లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మండలంలో అత్యధిక నిధులు రాగిమాను పెంట మరియు పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో నిధులు కేటాయించినదని గత 25 సంవత్సరములుగా వాటర్ ట్యాంకు రాగిమానుపెంట హరిజనవాడ నందు నిర్మాణం కోసం ఆ ప్రాంత ప్రజలు ఎంతగానో ఎదురు చూశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే ట్యాంక్ పనిని పూర్తి చేసి తాగునీరు అందించామని అలాగే రాగిమానుపెంట పంచాయతీ కి నూతన పశు వైద్యశాల భవనమునకు నిధులు కేటాయించారని ఇందుకుగాను ఎమ్మెల్యే మురళి మోహన్, ఎన్ పి జయప్రకాష్ నాయుడు, ధరణి ప్రసాద్ మరియు కూటమి నాయకులకు మా గ్రామం తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాం

## శ్రీరాముల వారి గుడి స్థలం ఆక్రమణపై తహాశీల్దార్‌కు ఫిర్యాదు

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 02



రేణిగుంట మండల పరిధిలోని అన్నాస్వామి పల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు తమ గ్రామ ఆలయ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గత 30 ఏళ్ల క్రితం గ్రామస్తులందరూ కలిసి మల్లవరం ఆనంద రెడ్డి అనే వ్యక్తి నుండి శ్రీరాముల వారి గుడి నిర్మాణం కోసం 34 అడుగుల పొడవు, 24 అడుగుల వెడల్పు గల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటి నుండి ఆ స్థలం గ్రామస్తులందరి ఆధీనంలోనే ఉంటూ సంరక్షించబడుతోంది.అయితే, అదే గ్రామానికి చెందిన ముప్పాల చెంగయ్య మరియు ముప్పాల విమల అనే వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, తప్పుడు పత్రాలు సృష్టించి ఆ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై నిలదీయగా సదరు వ్యక్తులు గ్రామస్తుల పట్ల దురుసుగా ప్రవర్తించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు ఆధారాలతో జరిగిన ఈ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, గ్రామ ప్రజలందరికీ సంబంధించిన దేవాలయ స్థలాన్ని తిరిగి అప్పగించాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అన్నాస్వామి పల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి పార్లమెంటు ఉభయ సభల్లో చట్టబద్ధత తలపించడం చారిత్రత్మక నిర్ణయం

### మోతుకూరి సోమశేఖర్ నాయుడు

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 2



ఐరాల మండలం,ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయం. ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఈ దివ్య ముహూర్తం ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశరేపింది. అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడింది ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారు.అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడానికి పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పాలనాపరమైన అంకితం చాలా గొప్పది. అమరావతి చట్టబద్ధత కోసం నిరంతరం శ్రమించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.విభజన బాధల నుంచి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు ఇది కేవలం నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది, అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చేసింది. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు అని పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జై కన్స్ట్రక్షన్ అధినేత మోతుకూరి సోమశేఖర్ నాయుడు అన్నారు.

## 104 వాహనం ద్వారా ప్రజలకు వైద్య సేవలు

### డాక్టర్ జి ఎస్ లక్ష్మి నరసమ్మ

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 2



104 వాహనం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు. ఐరాల మండలం ఇరువారం పల్లి, పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ఉచిత వైద్యం అందించిన వైద్యాధికారి డాక్టర్ జి ఎస్ లక్ష్మి నరసమ్మ. గురువారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా డాక్టర్ జి.ఎస్ లక్ష్మీ నరసమ్మ ఎంఎస్ జనరల్ సర్జరీ పూర్తిచేసుకుని మెడికల్ ఆఫీసర్ గా రావడం జరిగింది.104 వాహనం ద్వారా ప్రజలను పరీక్షించి వైద్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో 40 మంది రోగులు ఆరు మంది గర్భవతులు వైద్యం చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి అర్బన్, ఏఎన్ఎం ప్రశాంతి, 104 డీఈవో మనోజ్ కుమార్, ఆశా కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి పార్లమెంటు ఉభయ సభల్లో చట్టబద్ధత తలపించడం చారిత్రత్మక నిర్ణయం

### మోతుకూరి సోమశేఖర్ నాయుడు

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 2



ఐరాల మండలం,ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయం. ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఈ దివ్య ముహూర్తం ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశరేపింది. అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడింది ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవ రూ కదిలించలేరు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారు.అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడా నికి పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పాలనాపరమైన అంకితం చాలా గొప్పది. అమరావతి చట్టబద్ధత కోసం నిరంతరం శ్రమించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.విభజన బాధల నుంచి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు ఇది కేవలం నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది, అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చేసింది. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు అని పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జై కన్స్ట్రక్షన్ అధినేత మోతుకూరి సోమశేఖర్ నాయుడు అన్నారు.

# హాఫ్ మూన్ మోడల్ పద్ధతిలో డౌట్ ప్రూఫ్పింగ్ పండించడానికి రైతులు ఆసక్తి చూపాలి..





–జిల్లా ప్రకృతి వ్యవసాయ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ శివశంకర్

శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఏప్రిల్ 2 )

రైతులు పంటల పండించే విధానం లో హాఫ్ మూన్ మోడల్ పద్ధతి ద్వారా డౌట్ ప్రూఫింగ్ పద్ధతి లో భూమిని తొండకుండా అవి తిన కూలికలను తయారు చేసుకొని తిట్టుకోవడం ద్వారా సకాలంలో పంట తీసుకోవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ శివశంకర్ అన్నారు. గురువారం మండలంలోని మూలూరు గ్రామం లక్ష్మీపతి పొలంలో అర్ధ చంద్ర ఆకారం పద్ధతి ద్వారా పండించే పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి ఐసిఆర్పిఎస్ కి విత్తన గుళికలు మరియు అర్ధ చంద్రకారం నమూనా పద్ధతి పై శిక్షణ ఇవ్వడం జరిగినది ఎఫ్ ఎం టి రాజా ప్రతాప్ విత్తన గుళికలు ద్వారా పంట సీజన్ లో సరైనా సమయానికి ఆఫ్మూన్ పద్ధతి ద్వారా పంటలు పండించవచ్చు కావలసినా పదార్థాలు విత్తనాలూ కంది ,అనుములు,ఆముధము,అలసంధ గోరుచికుడు మొధలైనా విత్తనాలు ద్వారా ఆఫ్మూన్ గుళికలు తాయరి పద్ధతులు బీజామృత ద్వారా విత్తనాలు సుద్ది తరువాత ,బంకామట్టి మరియు గణజీవామృతం మరియు బుడిదా,నీరు ఉపయోగి ంచి విత్తనంగుళికలు తయారు చేసి రుతుపవనాలకు ముం దు వేదజల్లు పద్ధతి ద్వారా రైతులు వర్షపు నీటిని వాడుకొని సరైన సీజన్లో పంటలు పండించవచ్చు ఈ పద్ధతి ద్వారా రైతులు వ్యవసాయానికి అనుకూలం లేని భూములను కూడా ఆఫ్ మూన్ మోడల్ లో డౌట్ ప్రూఫ్పింగ్ పద్ధతి నందు భూమిని దున్నకుండ విత్తన గుళికలను తయారు చేసుకుని విత్తుకోవడం ద్వారా సకాలంలో పంట తీసుకోవచ్చు ఈ పద్ధతిని చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ శివ శంకర్ గారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ అనుమతి పొందినటువంటి గ్రామాల్లో రైతులకు శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతా ఉంది కాబట్టి జిల్లా రైతాంగం అందరూ కూడా ఈ పద్ధతిని ఆచరించవలసినదిగా రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం కోరుకున్నట్లు తెలిపారు.

## టిడిపి కార్యకర్తకి నివాళులు

.నాగలాపురం –స్వర్ణ సాగరం,ఏప్రిల్ 02:



నాగలాపురం పట్టణంలోని పడమర హరిజనవాడలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త లాశర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మృతి చెందడంతో విషయం తెలుసుకొన్న సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని లాశర్ మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 10000/–లు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్,పార్థిబాన్,ప్రణీత్ రెడ్డి,ఎండి కుమార్, మండేలా, నాగరాజు ,ఏలుమలై, జాన్సన్ ,సుబ్ర మని,నరేంద్ర రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## అమరావతి శాశ్వత రాజధాని పట్ల టిడిపి నేతలు సంబరాలు...



శ్రీరంగరాజపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 2

అమరావతి శాశ్వత రాజధాని పట్ల ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ లో టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని పార్లమెంటు సాక్షిగా చట్టం చట్టబద్ధత లభించడం చారిత్రాత్మకత విషయమని తెలిపారు ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ పురం మండలంలో ఆ 23 పంచాయితీల్లో రాత్రి 7 గంటలకు ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు దీపాలు వెలిగించి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు సహకార సంఘ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటచలం జిల్లా కార్యనిర్వక కార్యదర్శి తరుగు పూర్ణిమ బాబు, జలంధర్ నాయుడు సూరి రెడ్డి,రామిరెడ్డి మాధవ బల్ల దేవరాజు నాయుడు మాధవ నాయుడు చంద్రబాబు నాయుడు ఆనంద్ మనీ కుప్పయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాగలాపురంలో మిన్నంటిన అమరావతి సంబరాలు

నాగలాపురం –స్వర్ణ సాగరం ఏప్రిల్ 02:



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టసభల్లో పూర్తిస్థాయి చట్టబద్ధత లభించడంతో నాగలాపురంలో పండుగ ఉత్సాహం ఉరకలేసింది.ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో టిడిపి శ్రేణులు మరియు కూటమి నాయకులు భారీ ఎత్తున విజయ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి హాజరయ్యారు.వెలిగిన దీపాలు –మిన్నంటిన నినాదాలు అమరావతి ఆకాంక్ష నెరవేరిన వేళ, కార్యకర్తలు నాగలాపురం బైపాస్ విజయ్ ధాబా నుండి పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో తమ సంఘీభావాన్ని చాటుతూ "జై అమరావతి..జై ఆంధ్రప్రదేశ్"అంటూ చేసిన నినాదాలతో సాయిబాబా గుడి వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. "రాష్ట్ర భవిష్యత్తుకు ఇది ఒక నవ శకం" ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ,అమరావతి బిల్లు ఆమోదం పొందడం కేవలం ఒక ప్రాంత విజయం కాదని,ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ విజయమని అభివర్ణించారు. "అమరావతికి లభించిన ఈ చట్టబద్ధతతో రాష్టానికి పెట్టుబడుల ప్రవాహం పెరగనుంది.దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడమే కాకుండా, మన నియోజకవర్గ యువతకు కూడా పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది బలమైన పునాది,"అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతి-కోటలో జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో అంబరానంటిన సంబరాలు

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 2




ఆంధ్ర రాష్ట్ర శాశ్విత రాజధానిగా చట్టబద్ధం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని టిడిపి నేత జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు.అమరావతి రాష్ట్ర ఏకైక రాజధానిగా చట్టబద్ధం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్ సభ బుధవారం ఆమోదం తెలపగా,గురువారం రాజ్యసభ సైతం ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది.ఈ నేపథ్యంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో టిడిపి నేత షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోటలోని గోపాల్ రెడ్డి విగ్రహం సెంటర్ వద్ద కోట మండలం టీడీపీ నాయకులు బాణసంచా వేడుకలతో కాగడాలతో విజయోత్సవ దీపాలను వెలిగించి అందరికీ స్వీట్లు పంచిపెట్టి ఆనందోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్విత రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజ్యసభలో ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేయడం రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మిక ఘట్టంగా నిలిచిపోతుంది అన్నారు.శాశ్విత రాజధానిగా అమరావతి రావడం ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్ష మరియు చారిత్రాత్మక విజయం అని అన్నారు.ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాడానికి భారీ ప్రాణాళికలు రూపొందిస్తోందన్నారు.లోక్సభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా వైసీపీ నాయకుల తీరు సిగ్గుచేటు అన్నారు. వైయస్సార్సీపి నాయకుల అరాచకాలు భరించలేక రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికలలో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని వైసిపి నాయకుల తీరు మార్చుకోకపోతే 2029 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం అవ్వడం ఖాయమన్నారు.శాశ్వత రాజధాని అమరావతిని సాధించడానికి తీవ్ర కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ బాబుకు, గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ కు కోట మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి,వాకా విజయభాస్కర్ రెడ్డి,కొకర్ల మధు యాదవ్,తిరుమల శెట్టి కోటేశ్వరరావు,షేక్ శంషుద్దీన్, దారా సురేష్,తలం శ్రీనివాసులు, నందన్ మోహన్,పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి,నాయబ్, పోలమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి కి మద్దతుగా 350 బైకులతో బైక్ ర్యాలీ.

ఆంధ్రుల రాజధాని మన అమరావతి

ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధాని అమరావతి.

కూటమి శ్రేణులు ఆనందాల వెల్లువ .

స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఏప్రిల్ 02.




తిరుపతి జిల్లా నాయుడుపేట లో లోక్ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరా వతి పేరును చట్టబద్ధత కల్పించిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మరి యు సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవ ల విజయశ్రీ సూచనల మేరకు నాయు డుపేట టిడిపి పట్టణ అధ్యక్షుడు 786 రఫీ ఆధ్వర్యంలో మన రాజధాని మన అమరా వతి కి మద్దతుగా సుమారు 350 బైకులతో నాయుడుపేట గాంధీమందిరం నుండి బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. అమరావతికి మద్దతుగా నినాదాలు చేస్తూ,జాతీయ జండా ను రెపరెపలాడిస్తూ బైక్ ర్యాలీలో నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి జై అమరావతి నినాదాలు చేశారు.ఆ తర్వాత అంబేద్కర్ గారి విగ్రహం ముందు నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు 786 రఫీ ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి మన రాజధాని అమరావతికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు తెలుగుదేశం యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.. ఈ కార్యక్రమంలో సులూరుపేట జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మరియు ,తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి , అమవరపు సత్యం ,దార్ల రాజేంద్ర , మునిగోపి ,GVR నాయుడు,అవధానం సుధీర్,ధనుంజయ,రేవతి,హైమావతి, ముత్యాలయ్య,మస్తానన్న జువ్వల పాటి,ముత్యాలయ్య,తదితర నాయకులు పాల్గొని

## సర్పంచ్ నగేషం కు ఆత్మీయ వీడ్కోలు పలికిన డా షేక్ ఫరీద్ బాబా

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 02



రేణిగుంట గ్రామపంచాయతి కార్యాలయములో పంచాయతీ సర్పంచ్ గా పదవిలో కొనసాగిన నాగేష్, వార్డు మెంబర్లు ఖాదర్, ఇన్బా, రాజేష్, మణి, చైతన్య, చైతన్య తల్లిను పదవీ విరమణ మహోత్సవముగా పురస్కరించుకొని ఎం ఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డా షేక్. ఫరీద్ బాబా ఘనంగా సన్మానించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలం నుండి గ్రామ సర్పంచ్ గా వృత్తే ధర్మంగా అహర్నిశలు ప్రజలకు సేవ చేశారని, సర్పంచ్ బాధ్యత కి మునుపు దక్షిణ మధ్య రైల్వే ఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్ గా సక్రమంగా విధులను నిర్వర్తించారని, వారితో పాటు పంచాయితీ వార్డు మెంబర్లు సైతం ప్రజలందరి హృదయాల్లో మన్నలను పొందారని, వీరందరికి ఆయురారోగ్యాలతో మున్ముందు మరెన్నో ఉన్నతి పదవులు వరించాలని కలియుగ వెంకటేశ్వర స్వామి, ఏసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదములు కలగాలని డాక్టర్ షేక్ ఫరీద్ బాబా తో పాటు ఎంఏ జబ్బార్ ట్రస్ట్ కమిటీ మెంబర్. చెల్లూరు వాస్తవ్యులు విశిష్ట సేవ అవార్డు గ్రహీత పువ్వులు సిద్దయ్య వీరు ఇరువురు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేశారు.

## ప్రమాదంలో గాయపడినటిడిపి నాయకుల్ని పరామర్శించిన.... పైనేని మురళి

శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (ఏప్రిల్ 2 )



ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కే.ఎం రవి ,పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన రమేష్ వివిధ ప్రమాదంలో ఇటీవల గాయపడ్డారు. ఈ ప్రమాద సమాచా రం తెలుసుకున్న తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు,పైనేని మునెమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పైనేని మురళి గురువారం పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్యం క్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో తిరగాలని ఆ భగవంతుని కోరి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వీరిని అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్కలపూడి బాబు నాయుడు త్యాగరాజు నాయుడు తులసి యాదవ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతే మా రాజధాని

– దీపాలు వెలిగించి హర్షం వ్యక్తం చేసిన విపిఆర్ దంపతులు

– జై అమరావతి అంటూ నినాదాలు

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 2:



అమరావతి బిల్లుకు పార్లమెంట్లో ఆమోదం లభించడంపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం దీపాలు వెలిగించి తమ మద్దతు తెలిపి హర్షాతిరేకాలు తెలియజేశారు. ఇది ప్రజా రాజధాని అని .. నా రాజధాని అమరావతి అంటూ గర్వంగా చాటాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం సాధించిన విజయమన్నారు. జై అమరావతి నినాదాలతో హోరెత్తించారు.

## అనుభవంలో ఉన్న భూమికి... మ్యూటేషన్ నమోదు తగదు..?

– అనుభవదారుడు వివరణ

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఏప్రిల్ 2 )



అనుభవం మరొక రైతుకి, భూమి నమూనా రికార్డుల పరంగా మరో రైతుకి వేరువేరుగా ఉండడం ఇటీవల రీ సర్వేలో బయటపడింది. గురువారం మండలంలోని చిన్న బాపనపల్లి గ్రామానికి చెందిన గురువయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డుల పరంగా ఉన్న వ్యక్తి వెంటనే మీ సేవను సంప్రదించి ముటేషన్ కొరకు నమోదు చేశాడు. దీనిని గమనించిన అనుభవదారుడు ( అనుభవ రైతు ) వెంటనే సంబంధిత రెవిన్యూ అధికారిని సంప్రదించామన్నారు.మ్యూటేషన్ కట్టిన వ్యక్తికి ఎలాంటి అనుభవం లేదని, వాటిని రికార్డుల్లో నమోదు చేయుటకు అభ్యంతరం తెలిపాడు. మండలంలోని వేణుగోపాలపురం లెక్క దాఖలకు చెందిన సర్వేనెంబర్ 27–1లో నాలుగు ఎకరాల 14 సెంట్లు భూమి కలిగి ఉంన్నా మన్నారు. ఈ భూమిని సంబంధిత గ్రామానికి చెందిన టి సుబ్బయ్య అనే రైతు 1965లో కొనుగోలు చేసి అనుభవంలో ఉన్నామన్నారు. తదనంతరం.. ఈ పొలములో 20 సంవత్సరాల మామిడి చెట్ల పెంపకం కొనసాగుతుంది. అలాంటప్పుడు భూమిపై ఉన్న రైతుకు.. హక్కును కల్పించాలని సదరు రైతు రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఈ సర్వే నెంబర్ పై ముటేషన్ ప్రక్రియను నిలుపుదల చేయాలని అధికారులకు పత్రిక మూలంగా తెలుపుతున్నామన్నారు.

## నాయుడుపేట ఏఎంసి దుకాణ సముదాయాలను ఆకస్మిక గా తనికీ.

ఏఏంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.




స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రీల్ 02.

నాయుడుపేట పట్టణంలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో గల దుకాణ సముదాయాలను గురువారం నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలు లీజుకు తీసుకున్న వారు ప్రతి నెలా సక్రమంగా బాడుగలు చెల్లించాలన్నారు అలాగే దుకాణ సముదాయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తి గల వారికి కేటాయించాలని ఏఎంసీ అధికారులకు ఆయన సూచించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## కల్లిపేడు సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం.

స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఏప్రిల్ 02.





తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం తల్లిపేడు గ్రామపంచాయతీ సర్పంచ్ కుంపటి రత్నమ్మ, ఉపసర్పంచ్ ఒప్పాల వరలక్ష్మి, లతోపాటు వార్డు మెంబర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గురువారం కళ్లిపేడు పంచాయతీ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన తల్లిపేడు సర్పంచ్ కుంపటి రత్తమ్మ,ఉప సర్పంచ్ ఒప్పాల వరలక్ష్మి ల తోపాటు వార్డు మెంబర్లకు వైసిపి మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన సర్పంచి కుంపటి రత్నమ్మ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు,విఆర్ఓ మురళి, వైసిపి నాయకులు హరినాధ్,తిరుపాల్,సుంకర పవన్,బి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిప్రోలు సర్పంచ్ పరసా వెంకటరమణయ్య కు ఘన సన్మానం.

మాజీ మంత్రి పరసా వెంకటరత్నం.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 02.



నాయుడుపేట మండలం గోట్టిప్రోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ పరసా వెంకటరమణయ్యను మాజీ మంత్రి డాక్టర్ పరసా రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గురువారం గొట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పరసా వెంకటరమణయ్యను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పరసా వెంకటరత్నం ,గోట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాలయ్య,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచిగా పదవీ విరమణ చేసిన పరసా వెంకట రమణయ్యకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ పరసా వెంకటరమణయ్య సర్పంచిగా తన పదవీకాలంలో గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

## విరాట్ కోహ్లీ క్రికెట్ గురువు (కోచ్) కు ఘన స్వాగతం పలికిన జర్నలిస్ట్ రమేష్



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 02

ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ కోచ్ రాజ్ శర్మకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. చిత్తూరులో ఓ ప్రైవేట్ ఫంక్షన్లో హాజరవడానికి ఢిల్లీ నుండి కుటుంబ సమేతంగా ఇండిగో విమానంలో రేణిగుంటకు విమానాశ్రయం కు విచ్చేశారు. ఆయనకు జర్నలిస్ట్ రమేష్ వారి మిత్రబృందం క్రికెట్ అభిమానులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. క్రికెట్ పై మక్కువ ఉన్నవాళ్లను ప్రోత్సహిస్తానని కోచ్ తెలియజేశారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన చిత్తూరుకు బయలుదేరి వెళ్లారు.

## మానవాళికి క్రీస్తు చూపిన త్యాగ మార్గం స్ఫూర్తిదాయకం - కటికల వెంకటరత్నం



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 02

లోక రక్షకుడు యేసుక్రీస్తు తన ప్రాణాలను బలిగా ఇచ్చి, మానవాళిని పాప విముక్తులను చేసిన పవిత్ర దినం 'గుడ్ ఫ్రైడే' అని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా కనిగిరి నియోజకవర్గం క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన తన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రేమ – క్షమ క్రీస్తు సిలువపై ఉండి కూడా తనను హింసించిన వారిని క్షమించమని కోరడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని, అదే క్షమాగుణాన్ని మనం కూడా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.పేదల పక్షపాతి బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పాటుపడటమే క్రీస్తుకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు.వైసీపీ నిబద్ధత మన ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత, మైనారిటీ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, క్రీస్తు బోధించిన సమానత్వం, సేవా భావంతోనే మనం ముందుకు సాగుతున్నామని గుర్తుచేశారు.

## కురుగొండలో అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడంపై సంబరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిది

సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దారా అంకయ్య

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 02:



రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడంకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఎనలేనిదని టిడిపి సీనియర్ నాయకుడు, సహకార సంఘం అధ్యక్షుడు డాక్టర్ దారా అంకయ్య అన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడంతో గురువారం కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దారా అంకయ్య దారా అంకయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ముందుగా పీఎస్ఎస్ అధ్యక్షుడు దారా అంకయ్య నివాసం నుంచి ఎస్సీ కాలనీ లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దారా అంకయ్య మాట్లాడుతూ అమరావతిని రాష్ట్రానికి శాశ్వత రాజధాని చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇరువురి ఆశయం నెరవేరిందని తెలిపారు. ఇరువురు నాయకులు ఎక్కువగా శ్రమించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, అమరావతిని ఆంధ్ర ప్రదేశ్ శాశ్వత రాజధానిగా బిల్లు ఆమోదం పొందేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో భాగ్యనగరానికి ధీటుగా అమరావతి అన్ని హంగులతో రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాధాకృష్ణారెడ్డి, పద్మమ్మ, రాగిమణి, కన్నావని, రవి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. నా రాజధాని అమరావతి

– అమరావతి రైతులకు, ప్రజలకు నా సెల్యూట్

– నా రాజధాని అమరావతి అని గర్వపడేలా చేశారు

– దేవుడు సీఎం గారి వెంటే ఉన్నారు అనే దానికి ఇదే నిదర్శనం

– ప్రతి ఒక్కరూ సాయంత్రం రెండు దీపాలు వెలిగించండి

– ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు

– అమరావతికి మద్దతుగా భారీ ర్యాలీ.. తరలివచ్చిన ప్రజానీకం

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 2:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం అమరావతి రాజధాని బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం లభించడం ప్రతి ఒక్కరికీ గర్వ కారణమని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి అనేలా ప్రతి ఒక్కరూ ఉప్పొంగిపోయే విషయమన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మినగల్లులో బుచ్చిరెడ్డి పాలెం మండలం, మినగల్లు పంచాయతీ నందు, నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి



విచ్చేసిన ఎమ్మెల్యేకు ప్రజలు, స్థానిక నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం అభివృద్ధి, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రజల కలల రాజధాని అమరావతిని సాకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీగారికి, సీఎం చంద్రబాబు గారికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2014–19 మధ్య రాజధాని పనులు చేపడితే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందన్నారు. నాడు ప్రధాని మోడీని రాష్ట్రానికి తెచ్చి శంకుస్థాపన చేశారన్నారు. నేడు అదే రాజధానికి చట్టబద్ధత కల్పించి రాష్ట్ర ప్రజలను గర్వపడేలా చేశారన్నారు. దేశం మొత్తం అమరావతికి మద్దతుగా ఉంటే ఒక్క వైసీసీ మాత్రం వ్యతిరేకించి తమ బుద్ధి చూపిందని ఎద్దేవా చేశారు. ఇలాంటి నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని కూటమి ప్రభుత్వం నిరూపించిందని చెప్పారు. ఈ సందర్భంగా రైతుల కష్టాలను, వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రోజు సాయంత్రం రెండు దీపాలు వెలిగించి తమ సంఘీభావం తెలపాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 21 నెలల కాలంలో చేతల ప్రభుత్వం అని అభివృద్ధి చేసి నిరూపించుకున్నామన్నారు. ఎన్నికల చేసిన హామీలన్నీ అమలు చేస్తూ సంక్షేమ పథకాలను గడపకే చేర్చామన్నారు. ?కొత్త మినగల్లులో 15 లక్షల 60 వేలతో 3 సిసి రోడ్లు, ?పాత మినగల్లులో 10 లక్షలతో నిర్మించిన స్మశానవాటికకు వెళ్లే సిసి రోడ్డు ప్రారంభోత్సవాలు, 40 లక్షలతో వాటర్ పైప్‌లైన్ శంకుస్థాపన మొత్తం 65 లక్షల 60 వేలతో చేసుకుంటున్న అభివృద్ధి పనులే కూటమి ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నాయని చెప్పారు. 52 లక్షలతో కాలువల్లో పూడిక తీత చేపట్టామన్నారు. మినగల్లు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత పంచాయతీ కార్యాలయాన్ని గ్రామస్తుల అభ్యర్థన మేరకు 90 వేల రూపాయలు వెచ్చించి గ్రంథాలయంగా మార్చడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన దక్షత, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదల రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలన్న యువనేత, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి లోకేష్ గారి కృషి చూస్తుంటే ఇలాంటి నాయకులు దొరకడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్నికార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, చేనేత ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి శేషయ్య, నాయకులు సురేష్ రెడ్డి, బోరు రాము, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం వల్లే చంద్రబాబు నిధులు ఇచ్చారు

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 2.

వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది సర్పంచులు గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు చేయడం వల్లే గడిచిన ఒకటిన్నర సంవత్సరంలో పంచాయతీలకు చంద్రబాబు నిధులు మంజూరు చేశారని, లేదంటే నిధులు ఇచ్చేవారు కాదని బంగారంపేట, జీలపాటూరు సర్పంచులు దేవారెడ్డి నాగేంద్రరెడ్డి, కందమూడి శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిషత్ ప్రాంగణంలో జరిగిన సర్పంచుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. గడిచిన వైకాపా పాలనలో పంచాయతీల అభివృద్ధి కోసం ఒక్క పైసా విధిల్చలేదని, కేంద్రం విడుదల చేసిన నిధులను కూడా బటన్ నొక్కి దారి మళ్ళించారని ఆరోపించారు. దాంతో గ్రామాల్లో మూడేళ్లు అభివృద్ధి, సంక్షేమం లేకపోవడంతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొన్నట్లు గుర్తు చేశారు. జిల్లాలో ఉండే సర్పంచుల తోపాటు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సర్పంచులందరూ కలిసి సచివాలయం ముట్టడి, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద





ఆందోళనలో, పార్లమెంట్ వద్ద నిరసనలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అప్పట్లో సర్పంచులు చేసిన పోరాటం వల్ల ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలకు నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తయినప్పటికీ ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల అభివృద్ధి కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన సర్పంచులను శాలువాలో పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. మండలంలోని 24మంది సర్పంచులకు గాను కేవలం 12 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలరాణి, తహసిల్దార్ హరికృష్ణ, సర్పంచులు సంచి కృష్ణయ్య, శ్రీపతి ధనలక్ష్మి, తడగల వాణి, తుపాకుల చిత్ర, కమలమ్మ, గెంజి పెంచలమ్మ, పసల స్వప్న, వెంకటయ్య, వివిధ పంచాయతీల కార్యదర్శిలు, ఏవో విజయభారతి, ఏఈ మనోజ్ కుమార్, నాయకులు ప్రసాద్ నాయుడు, మదన్ నాయుడు, లింగమ్మ నాయుడు, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లిలో అమరావతికి మద్దతుగా కూటమి నేతల ఘన సంబరాలు

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 2:-





చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లిఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తూ, బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బి.ఎం. కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక చెక్‌పోస్ట్ కూడలి వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని "జై అమరావతి.. జై జై అమరావతి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.బాణసంచా మరియు మిఠాయిల పంపిణీ: అమరావతికి చట్టబ ద్ధత లభించిన శుభసందర్భంగా బాణసంచా పేలుస్తూ, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. అమరావతికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర చరిత్రలో ఒక మంచి పరిణామమని, ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మరియు అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యాలయంలో పాల్గొన్నారు..

## జననేతకు హృదయపూర్వక ధన్యవాదాలు..

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయకర్ రెడ్డి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 02.



తిరుపతి జిల్లా నాయుడుపేట లో బిజెపి నిర్వహించిన సమావేశం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సన్నారెడ్డి దయకర్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తూ, ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ, పార్లమెంట్ ఉభయ సభల్లో రాష్ట్ర విభజన చట్టం 2014 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ప్రకటనలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కీ రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తారు..

## రగ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని నవ్య

స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 02




నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1 వరకు డోర్నకల్ బిషప్ గ్రౌండ్స్ లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్ 17 రగ్బీ పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కం ఎలక్షన్లో పియం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ డోర్నకల్ పాఠశాల లో 8వ తరగతి చదు వుతున్న నల్ల మాద నవ్య శ్రీ జాతీయస్థాయి పో టీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు, బండి నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ కే రవికుమార్, తెలియజేశారు. ఎంపికైన విద్యార్థిని ఈ నెల 5,6,7,8వ తారీకు న ఒడిస్సా రాష్ట్రం, భువనేశ్వర్ లోని కళింగ స్టేడియం లో జరిగే టోర్నమెంట్లో పాల్గొంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అప్పి రెడ్డి, శంకర్, మంజులత, శ్రీనివాస్, రామ్ నాయక్, శేషు కుమారి, వెంకటేశ్వర్లు, రమేష్, అమీనాభి, వసంత రాణి, శంకరయ్య, దమయంతి, బిచ్చు, సాయబలి, సమిత, కమల, అనిత, సీతారాములు, శ్యామల మాలతి, వరలక్ష్మి, విద్యాసాగర్, ప్రశాంతి, ఎంపికైన విద్యార్థిని నీ అభినందించారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 02



సీఎం రేవంత్ రెడ్డ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు .గురువారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో 21 మంది లబ్ధిదారులకు 7,లక్షల 11 వేల విలువగల రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రగతి లో భాగంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరి నాథ్, వైస్ చైర్ పర్సన్ మాధ లావణ్య శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, వార్డ్ కౌన్సిలర్లు ప్రమీల, హేమలత,రామకోటేష్,వీరన్న, గారే రమేష్,సంధ్య నాయకులు వంకుడోత్ వీరన్న, బత్తుల శ్రీనివాస్,హరి కృష్ణ, తాళ్లూరి హనుమాన్, రెడ్డబోయిన శంకర్,మామిడి నాగరాజు,అంగోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.. అమరావతితో సాధ్యం

**రాజధానికి భూములిచ్చిన ప్రతి రైతుకు ఇది గర్వకారణం**

**- నిరుపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**- 67 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**

**- ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు శ్రీ రామ లక్ష**

**- కోవూరులో జరిగే అభివృద్ధి కళ్లకు కనిపించడం లేదా**

**- ఆరుసార్లు ఎమ్మెల్యే.. చేసిందేంటి.. విచారణ చేస్తే అన్నీ బయటకు వస్తాయి**

**- నియోజకవర్గంలో ఎలాంటి అవకతవకలు జరగట్లేదు**

**- ఇప్పటికే అధికారులకు కూడా తగిన ఆదేశాలు ఇచ్చాం**

కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 2:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి.. అమరావతి రాజధానితో సాధ్యమని, అందుకే చట్టబద్ధంగా రాజధాని ఏర్పాటు కాబోతోందని కోవూరు ఎమ్మెల్యే శ్రీ మతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. రాజధాని ఏర్పాటులో భాగం అయిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. రాజధానికి చట్టబద్ధత కల్పించడంలో కీలక పాత్ర వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గురువారం విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులకు చెక్కులు అందజేశారు. రైతులు తమ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని రాజధాని కోసం అందించినట్లు వివరించారు. వారి సేవలను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తున్నారని స్పష్టం చేశారు. నెల్లూరు పార్లమెంట్, కోవూరు నియోజకవర్గ పరిధిలో 67 మందికి దాదాపు రూ.66 లక్షలు అందజేశారు.



**తప్పుడు ఆరోపణలు రాస్తే.. తీవ్ర చర్యలు తీసుకుంటాం..**

సాక్షి ఛానల్‌లో వచ్చిన అవాస్తవాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తీవ్రంగా ఖండించారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తనకు ఆక్రమణలు చేసే అవసరం లేదన్నారు. నియోజకవర్గంలో ఏ తప్పు జరిగినా కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ గారికి వివరించామన్నారు. తనపై పిచ్చి ఛానల్‌లో పిచ్చి వార్తలు రాస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకొంటున్న ప్రసన్న కుమార్‌రెడ్డి ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు. కనిగిరి రిజర్వాయర్‌కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని అన్నారు. చెత్త మాటలు మాట్లాడుతూ తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎక్కడైనా తప్పు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ అధికారులకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. రేగడి చెలికలో గత ప్రభుత్వంలో ఎత్తిన గ్రావెల్ లెక్కలు ఎన్నో ఉన్నాయన్నారు. మీడియా ప్రతినిధులు నిజానిజాలు తెలుసుకుని వాస్తవాలు వెల్లడించాలన్నారు. ఎమ్మెల్యే అంటే ఏంటో తాను చేసి చూపిస్తున్నానని చెప్పారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో వదిలేసిన అనేక పనులను నేడు తాము చేస్తున్నామని స్పష్టం చేశారు. ఉప్పుటేరుకు 10 కోట్లు శాంక్షన్ చేశారని అన్నారు. కనిగిరి రిజర్వాయర్ మరమ్మతులకు 48 కోట్లు కేటాయించారని, ప్రస్తుత రిపేర్లకు 5 కోట్లు అందించారన్నారు. తమకు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని, నాయకులు కూడా సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పని చేస్తా: నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

**- పదవి కాలం ముగించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం**



మనుబోలు,స్వర్ణ సాగరం:

12 సంవత్సరాల గా మా కుటుంబాన్ని ఆదరించిన గ్రామస్తులకు నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గురువారం మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో సర్పంచి వార్డు మెంబర్ల పదవీకాలం పూర్తి కావడంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కాలంలో వైసీపీ టీడీపీ పార్టీల హయాంలో పనిచేశానన్నారు. అయితే గ్రామంలో రాజకీయాలకు అతీతంగా సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దామన్నారు. వైసీపీ హయాంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువ నిర్మాణాలు చేపట్టామన్నారు. అలాగే ఏడో తరగతి వరకు ఉన్న ప్రభుత్వ పాఠశాలను తీసివేయాలని ప్రభుత్వం భావించినప్పుడు దానికి వ్యతిరేకంగా హైకోర్టు కెళ్ళి స్టే తీసుకొని వచ్చి దాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు పదోతరగతి వరకు తీసుకొని వచ్చి దానికి అనుబంధంగా బీసీ హాస్టల్ ను ఏర్పాటు చేశామన్నారు. తాము గ్రామస్తులకు ఎప్పుడు అండగా ఉంటామని ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాంబవతమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అంబటి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీహరి రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు యశ్వంత్,మోహన్ రావు వెంకటాచలం పంచాయతీ కార్యదర్శి అంకబాబు సైదాపురం డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కాలంలో వైసీపీ టీడీపీ పార్టీల హయాంలో పనిచేశానన్నారు. అయితే గ్రామంలో రాజకీయాలకు అతీతంగా సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దామన్నారు. వైసీపీ హయాంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువ నిర్మాణాలు చేపట్టామన్నారు. అలాగే ఏడో తరగతి వరకు ఉన్న ప్రభుత్వ పాఠశాలను తీసివేయాలని ప్రభుత్వం భావించినప్పుడు దానికి వ్యతిరేకంగా హైకోర్టు కెళ్ళి స్టే తీసుకొని వచ్చి దాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇప్పుడు పదోతరగతి వరకు తీసుకొని వచ్చి దానికి అనుబంధంగా బీసీ హాస్టల్ ను ఏర్పాటు చేశామన్నారు. తాము గ్రామస్తులకు ఎప్పుడు అండగా ఉంటామని ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాంబవతమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అంబటి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీహరి రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు యశ్వంత్,మోహన్ రావు వెంకటాచలం పంచాయతీ కార్యదర్శి అంకబాబు సైదాపురం డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత రాజధాని బిల్లు ఆమోదంపై తెదేపాలో సంబరాలు

**బైక్ ర్యాలీతో టీడీపీ నేతలు**

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 02





అమరావతిని ఆంధ్రుల శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంట్ ఉభయసభల్లో బిల్లు ఆమోదం పొందటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు సూళ్లూరుపేట పట్టణంలో పురవీధులలో బైక్ ర్యాలీతో సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకునా టీడీపీ నేతలు,జన సైనికులు పెద్ద ఎత్తున జై అమరావతి జై చంద్రబాబు జై పవన్ అన్ని నినాదలతో హోరెత్తించి బైక్ ర్యాలీ చేపట్టారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి బాణాసంచా కాల్చి అందరికి స్వీట్లు పంపిణీతో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆగు తోట రమేష్ మాట్లాడుతూ గత వైకప్ప పాలనలో రాజధాని ఏదో చెప్పలేని స్థితి.ఈ రోజు మా రాజధాని అమరావతి అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన కృషి చేసిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,ప్రధానమంత్రి మోదీలకు కృతజ్ఞతలు తెలిపారు.అమరావతి శాశ్వతమని,ఇది తెలుగువారి కీర్తికి తలమానికంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుతోట రమేష్,తెదేపా కార్యకర్తలు,తదితర టీడీపీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం

**- నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట.**

మనుబోలు, స్వర్ణ సాగరం:

మండలంలోని లక్ష్మీ నరసింహ పురం దేవాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ఆగమన శాస్త్రం ప్రకారం అర్చకులు రాజీవ్ చక్రవర్తి సమక్షంలో 35 అడుగుల ధ్వజస్తంభాన్ని అర్చకులు మంత్రోచ్చారణ మధ్య భక్తులు చూస్తుండగా భక్తిశ్రద్ధలతో కొత్త ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు ఇక్కడున్న ధ్వజస్తంభం ఒరిగిపోయి శిధిలావస్థకు చేరుకుంది.50 సంవత్సరాల కు పూర్వీకులు వేసి. ఒరిగిన ధ్వజస్తంభాన్ని తొలగించి దాని స్థానంలో కొత్తజీవ ధ్వజస్తంభాన్ని ఎట్టకేలకు గురువారం నిలుపు చేశారు. గుంటూరు జిల్లా చెరుకుపల్లి నుండి 35 అడుగుల ధ్వజస్తంభాన్ని తెప్పించి గూడూరు కు చెందిన ఆచార్యులు టేకు కొయ్య ధ్వజస్తంభాన్ని చెక్కారు. గురువారం 9 గంటల ఐదు నిమిషాలకు శాస్రోస్తకంగా అర్చకులు పూజల మధ్య ధ్వజస్తంభాన్ని కైకార్యాలు చేసి ప్రతిష్టించారు. ముందుగా గురువారం ఉదయం హోమాలు యాగాలు పూర్తి చేశారు. అనంతరం ధ్వజస్తంబాన్ని ప్రతిష్టించే ముందు అక్కడ బంగారం వెండి రాగి ఇత్తడితో చేసిన నవరత్నాల నాణాలను అర్చకులు రాజీవ్ చక్రవర్తి సమక్షంలో ప్రత్యేక పూజలు వేసి గుంటలవేశారు. ధ్వజ స్థంభం శిఖరానికి ప్రత్యేక పూజలు చేసి ధ్వజస్తంభాన్ని లక్ష్మీనరసింహస్వామి భక్తులు కేకలు పెడుతూ ధ్వజ స్తంభాన్ని పైకి లేపారు క్రేన్ సహాయంతో భక్తులు



ధ్వజస్తం పైకి లేపుతుండగా పెద్ద సంఖ్యలో స్వామివారికి స్తోత్రాలు చెబుతూగోవిందా. గోవిందా నామ స్మరణ మారమోగింది అనేక మంది మహిళలు వీడియోలు తీస్తూ ధ్వజస్తంభం ప్రతిష్టించే కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆ సమయంలో భక్తులు పులకరించిపోయారు ధ్వజ స్తంభాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం దక్కినందుకు ఎంతో సంతోషపడ్డారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు లేకుండా ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడంతో అటు పూజారులు ఇటు భక్తులు ఆనంద వ్యక్తం చేశారు. గర్భగుడి పైన పూర్ణ హతి మహాకుంభాభిషేకం లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం వైభోగంగా. స్వామివారి కల్యాణాన్ని భక్తులు వీక్షించారు మంగళమేళం మంత్రోచ్చారణ మధ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం పూర్తి అయిన వెంటనే భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎప్పుడో వందల సంవత్సరాల క్రితం జరిగిన ఇలాంటి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ధ్వజస్తంభం ప్రతిష్టమే భక్తులు కనులారా చూసి తన్మయం చెందారు. మూడు రోజులు పాటు ఎంతో నిష్టగా భయభక్తులతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని ఈ క్రతువును పూర్తి చేశారు స్వామివారి దేవాలయం పేరుతోనే శ్రీ లక్ష్మీ నరసింహ పురం గ్రామం ఇక్కడ వెలిసింది. ఇక్కడున్న స్వామి వారి విగ్రహం ఎంతో శక్తివంతమైనదని భక్తులు కోరిన కోరికలు తీర్చే దేవుడని గ్రామస్తులు చెబుతున్నారు సంతానం లేనివారు మొక్కు కుంటే సంతానం కలుగుతుందని ఎలాంటి కోరికలైనా తీర్చే దేవుడు లక్ష్మీనరసింహస్వామిని ఆ గ్రామస్తులు గంటాపదంగా చెబుతున్నారు. అందువల్ల ఇక్కడున్నలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి మండలంలో ఎంతో పేరు ఉంది. ఈ కార్యక్రమానికి బెంగళూరు హైదరాబాద్ చెన్నై నెల్లూరు గూడూరు ఇతర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు బంధువులు ఇక్కడకు చేరుకుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి తరించారు. ధ్వజస్తం ప్రతిష్ట కార్యక్రమంలో అందరూ ఒక చోట చేరి క్షేమాలు తెలుసుకోవడం పలకరించుకోవడం ఒకరినొకరు చూసుకోవడం విశేషం. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ధర్మకర్తలకు గ్రామస్తులు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు అలాగే పూజారులు కూడా కృతజ్ఞతలు తెలిపారు గురువారం రాత్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం కన్నుల పండుగ గా జరిగింది. గ్రామంలో జరిగిన ఊరేగింపులో భక్తులు టెంకాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. స్థానిక పూజారి పల్లాప్రోలు వెంకటనాథ చార్యులు భక్తులకు గ్రామస్తులకు కార్యక్రమం జయప్రదం చేసిన ప్రత్యేక పూజలు ధర్మకర్తలకు ధన్యవాదాలు చెప్పారు

## పదో తరగతి విద్యార్థుల సంబరాలు..

**విద్యార్థులకు పౌష్టికాహారం అందజేసిన పాటూరు ఉపాధ్యాయులు..**



కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 2:

కోవూరు మండలంలోని పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు పూర్తికావడంతో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల నుండి బయటకు వచ్చిన విద్యార్థులు తమ పరీక్షల అనుభవాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ముఖ్యంగా పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ పాఠశాలకు వెళ్లి పరీక్షలు రాసిన విధానాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ అలీ అహ్మద్, స్టాఫ్ సెక్రటరీ మారెళ్ళ చంద్రమోహన్ మరియు ఉపాధ్యాయ బృందం అంతా కలిసి విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ చూపారు. పరీక్షల అనంతరం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వారందరికీ ప్రత్యేకంగా పౌష్టికాహారాన్ని తయారు చేయించి స్వయంగా అందించారు. ఉపాధ్యాయులందరూ సమష్టిగా చేసిన ఈ కృషి విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ టీచర్ ట్రైనర్ మొహసిన్ సుల్తానా, వసతి గృహ సంక్షేమ అధికారి విజయ్ కుమార్, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు తోట శేషయ్య,కేశవర్ధిని తెలుగు పండితులు వల్లి భాషా, జీవశాస్త్ర ఉపాధ్యాయుని మన్ని ఉమామహేశ్వరి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని విజయకుమారి, హిందీ పండితులు సత్తాజ్, గణిత ఉపాధ్యాయుని అరుణ, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణమోహన్, సిఆర్ఎంటి ఎం శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ శీనమ్మ అటెండర్ భూదేవమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి శాశ్వత రాజధాని:టీడీపీ సంబరాలు

**- బైక్ ర్యాలీ నిర్వహించిన టీడీపీ నేతలు**



మనుబోలు,స్వర్ణసాగరం:

అమరావతిని ఆంధ్రుల శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంట్ ఉభయసభల్లో బిల్లు ఆమోదం పొందటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మనుబోలు జాతీయ ప్రధాన కూడలి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రహదారిపై టీడీపీ నాయకులు, జన సైనికులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జై అమరావతి... జై చంద్రబాబు.. జై పవన్...అంటూ నినాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి అందరికి స్వీట్లు పంపిణీ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాలనలో రాజధాని ఏదో చెప్పలేని స్థితి నుండి నేడు 'మా రాజధాని అమరావతి ' అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన ప్రధానమంత్రి మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి శాశ్వతమని, ఇది తెలుగువారి కీర్తికి తలమానికంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్, శివుడు రాజా గౌడ్, సాని వెంకటరమణయ్య, పద్మనాభ రెడ్డి,దండు శేఖర్ రెడ్డి, చలగిరి ప్రసాద్ మాల్యాద్రి, ప్రసాద్, పెనుబాక మహేష్, జాకీర్ ఖాదర్ వల్లి తదితర టీడీపీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## రాజధాని పరిష్కారంతో పట్టణంలో సంబరం

**పట్టణాధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వహణ**



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 02

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని గా అమరావతి ని పార్లమెంట్ లో పాస్ అయిన బిల్లును పురస్కరించుకొని రేణిగుంట మండలం ఎన్టీఆర్ కూడలినందు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో రేణిగుంట టీడీపీ పార్టీ పట్టణాధ్యక్షులు మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు



మనుబోలు, స్వర్ణ సాగరం:

గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నెల్లూరు నగరానికి చెందిన ఎం.ఏ.ఎ.కె ప్రసన్న కుమార్, మమత దంపతులు వీరి కుమారులు ధనుష్, చరణ్ తేజ వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## ఐదు సంవత్సరాలు సేవలు భేష్.. సర్పంచ్‌కు ఘన సన్మానం

ముత్తుకూరు:స్వర్ణ సాగరం



దమ్మాయిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పాటు సేవలందించిన సన్నారెడ్డి హారతి రెడ్డిని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వైకాపా నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాముల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. ఎంపిటిసి సభ్యురాలు మూగ కీర్తి కూడా కార్యక్రమానికి విచ్చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కావలి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, పల్లవరం రమణయ్య, మన్నేపల్లి శేషయ్య, మూగ లక్ష్మయ్య పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారం, స్థానిక పార్టీ అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ప్రోత్సాహంతో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులు సభాముఖంగా వివరించారు. అనంతరం సన్నారెడ్డి హారతి రెడ్డికి సాలువాలు కప్పి, పూలమాలలు వేసి సోదర భావంతో ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు